కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 24 ఫిబ్రవరి 2024 10పేజీలు

## ఉపాధ్యాయులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సూర్య జూలపల్లి



2 లో..



# సమ్మక్క దర్శనం.. భక్తజన పరవశం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

- వీణవంకలో మొక్కులు తీర్చుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న విజయ రమణారావు
- అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

2 లో..

## ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

- జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా

**సూర్య జగిత్యాల ప్రతినిధి:** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల వరకుకు సంబంధించిన త్రైమాసిక సమీక్ష లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి మరియు డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల త్రైమాసికంలో వ్యవసాయ (మిగతా 2లో)



## సంత్ సేవాలాల్ ఆశయసాధనకు పాటు పడుదాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సిరిసిల్ల పట్టణంలో సేవాలాల్ 285 జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల.** సంతు సేవాలాల్ ఆశయసాధనకు పాటు పడుదాం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో జరిగిన సంతు సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సంతు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు.సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దురాచారలు రూపుమాపేందుకు సంతు సేవాలాల్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. బ్రిటిష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తన వంతు పాత్ర పోషించారని,గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం (మిగతా 2లో)



# సమ్మక్క దర్శనం... భక్తజన పరవశం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని భక్తజనం పరవశం పొందారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జ%శీ%పేట, పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మల్యాల, పెగడపల్లి మాజీ సర్పంచులు లంక రాజేశ్వరి సదయ్య, ఆరేల్లి సుజాత రమేష్ లు గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయ రమణారావు ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలుపొందితే ఎత్తు బెల్లము చెల్లిస్తామని మొక్కుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు ఎత్తు బెల్లము చెల్లించి సమ్మక్క సారలమ్మ లకు వారి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఎత్తు బంగారము పంచి పెడుతూ, ఎదురుకోళ్లను అప్పగిస్తూ, తలనీలాలు సమర్పిస్తూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. సమ్మక్క,సారలమ్మ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఓంకార్ యాదవ్, తన సిబ్బంది తో తగు చర్యలు తీసుకున్నారు. జాతర ఉత్సవాలను స్థానిక తాహాసిల్దార్ ఎండి జాహెద్ పాషా, ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామస్తుల, భక్తుల కోరిక మేరకు మీర్జంపేట్ సమ్మక్క జాతర వరకు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ వనదేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ లు ఉయ్యాల అశోక్, శ్రీపతి మొగిలయ్య గౌడ్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు అంతటి అన్నయ్య గౌడ్,ఎండి మునీర్, గాజన వేన సదయ్య, డొంకెన మొగిలి, ఈద సత్యనారాయణ రెడ్డి, తులా మనోహర్ రావు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసి సతీష్, రామిడి తిరుపతిరెడ్డి, చేతి ధర్మయ్య ,మొగిలి సదానందం, పోశాల సదానందం బాలే సమ్మయ్య, రావి సదానందం, గాజుల మోహన్, మేడి అశోక్ గౌడ్, కాల్వ వేమారెడ్డి, ముస్కు మధుకర్, అనుముల రాజిరెడ్డి ,చీర ఒదేలు, ఎంపీటీసీ లు గూడేపు జనార్ధన్ రెడ్డి, సుముఖం నిర్మల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, అరెల్లి సుజాత రమేష్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, సిరికొండ కొమురయ్య, అయిత శ్రీనివాస్, నక్కల రాజమల్లు,మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు వీరగోని సదయ్య గౌడ్, చిలువేరు గణపతి, జంగా సుఖేందర్ రెడ్డి, చలిగంటి రామచంద్రం, నక్కలగిరి, గోపగోని రాజయ్య గౌడ్, ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, జంగా తిరుపతి రెడ్డి, జంగ రమణారెడ్డి, నక్కల కొమురయ్య, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్, కొండా శ్రీనివాస్,జాతర కమిటీ సభ్యులు, యవకులు, మహిళాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



**సూర్య, వీణవంక:**

ఈ ప్రాంత ప్రజలు సమ్మక్క – సారలమ్మల దీవెనలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర రవాణా,



బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోనీ సమ్మక్క – సారలమ్మ లను మంత్రితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా జాతరకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ లను జాతర కమిటీ చైర్మన్, ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి తో పాటు వీణవంక, జమ్మికుంట మండల కాంగ్రెస్ నేతలు పూల మాలలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు తెలంగాణను పరిపాలించిన ప్రభుత్వాన్ని అసహ్యించుకున్న ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకవచ్చారని, కొంత మంది నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఆలాంటి వారు తమ పద్దతులు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, పిసిసి మెంబర్ కృష్ణా రెడ్డి, నాయకులు రఘుపాల్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, పత్తి సమ్మిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జీడి దేవేందర్, సాహెబ్ హుస్సేన్, మేకల ఎల్లారెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, మాదాసి సునీల్, జడల శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, మూల పుల్లారెడ్డి, సతీష్, రజాక్, గట్టయ్య, అనిల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆ అమ్మ ఆకలి తీరుస్తుంది...

**సూర్య పెద్దపల్లి**

అమ్మవారి జాతర దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల కోరికలు తీర్చడమే కాదు.. పేదవారి కడుపు నింపుతుంది.. తల్లికి బిడ్డపై ప్రేమ ఎంతంటే వర్ణించలేనంత.. అవును అమ్మ ప్రేమకు కొలమానం అస్సలు ఉండదు. నవమాసాలు మోసి కన్న బిడ్డ కు తన కడుపు మాడ్చుకొని బిడ్డ కడుపు నింపుతుంది. ఆకలితో ఉన్న అలాంటి ఓ తల్లి కి నువ్వు తినమ్మా అంటూ తన తల్లికి తినిపిస్తూ కనిపించిన దృశ్యం పలువురి హృదయాలను కదిలించింది..గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరలో బాల మహాత్ముడి వేషధారణ వేసుకొని జాతరకు వచ్చిన భక్తులు ఇచ్చిన కానుకలతో తమ కడుపు నింపుకుంటున్నరూ..

సూర్య ఫోటోగ్రాఫర్.. పెద్దపల్లి

## ఉపాధ్యాయులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి.

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య జూలపల్లి**

భావితరాలను ప్రభావితం చేసే పాఠశాలలో అధికారులు, సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, కోడిగుడ్డు వారానికి ఎన్నిసార్లు అందిస్తున్నారని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి కోడిగుడ్డు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసిన కలెక్టర్, ముందస్తు సమాచారం లేకుండా ఉపాధ్యాయులు సెలవులు తీసుకోవద్దని, పాఠశాల విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న పాఠశాల పనితీరును తహసీల్దార్ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, తదితర అంశాలను పర్యవేక్షించాలని కలెక్టర్ తహాసిల్దారును ఆదేశించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, అనవసర ఒత్తిడికి గురి కావద్దని, ఉపాధ్యాయులు అందించిన ముఖ్య పాఠ్యాంశాలను రెండు మూడుసార్లు చదివి పునరావృతం చేసుకుని పరీక్షకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు విషయంలో ఏ సబ్జెక్టులోనైనా భయం కలిగితే, సదరు విద్యార్థికి ఆ సబ్జెక్టు పై మరింత పట్టు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధతో ఉపాధ్యాయులు శిక్షణ అందిస్తారని, విద్యార్థులు తమకు ఉన్న ప్రతి సందేహాన్ని నిరభ్యంతరంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగించు కొని 10వ తరగతి పరీక్షల్లో మంచిఫలితాలు సాధించాలని, జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పదవ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జూలపల్లి తహసిల్దార్ బషీరోద్దీన్, ఉపాధ్యాయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

(మొదటి పేజి తరువాయి)

రుణాలకు సంబంధించి 1400 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు 578 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 5683 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా రుణాల కింద 330 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 192 మందికి మంజూరు చేశామని తెలిపారు. %ావీఖీవీజు% కింద ఇప్పటికే 252 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 586 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు 54.57 కోట్లు అందించామని తెలిపారు. సమావేశాలకు



హాజరయ్యే సమయాలలో బ్యాంకర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైనా, ప్రభుత్వ శాఖల అధికారులైనా సమీక్ష సమావేశానికి రావొద్దని మందలించారు. జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీం లలో ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని అదనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజినల్ డిప్యూటీ హెడ్ ఆర్బీఐ ఎల్. డి. ఓ. సాయితేజ రెడ్డి, నాబార్డ్ డిడిఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాం ప్రసాద్, డిఆర్డీఓ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు సాయిబాబా , ఎఫ్ ఎల్ సీ. కోట మధు సూదన్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ ఆశయసాధనకు పాటు పడుదాం

(మొదటి పేజి తరువాయి)

సేవ చేసిన గొప్ప వ్యక్తి సంత్ సేవాలాల్ అని కొనియాడారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ,మంచి నడవడికలో నడవాలని యువతకు సంత సేవాలాల్ బోధించిన సూక్తిని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.సంతు సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని స్వీకరించి వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి విషయంలో ఇలాంటి అపోహలు పెట్టుకోవద్దని,గిరిజనులకు పొడు భూముల పట్టాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్, గిరిజన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో పోటెత్తిన భక్తులు

**సూర్య, శంకరపట్నం**

మండలంలోని కేశవపట్నం లో సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు పొటెత్తారు. అభయారణ్యం భక్తుల సందడితో జనారణ్యంగా మారింది. శుక్రవారం ఒక్కరోజే సుమారు 20 వేల మంది వనదేవతలను దర్శించుకున్నట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరలో తొలిరోజే పెద్ద సంఖ్యలో భక్తులు రావడం గమనార్హం. జిల్లాలోని పలువురు ప్రముఖులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. శంకరపట్నం మండలంలోని ప్రజాప్రతినిధులంతా జాతరలో భాగస్వాములయ్యారు. తమ కొర్కెలు తీర్చాలని వందల మంది తల్లుల గద్దెల ప్రాంగణంలో వరం పట్టారు.


**పసుపు కుంకుమల సమర్పణ...**



శంకరపట్నంలో సమ్మక్క-సారలమ్మ జాతరలో వెంకయ్యగుట్ట నుంచి కేశవపట్నం వాస్తవ్యులు కోయ రాజులు, ఒగ్గు స్వాముల డోల్ మేళాలతో వనదేవతలకు పసుపు, కుంకుమలను సమర్పించారు. సుమారు రెండు గంటల పాటు గోప్యంగా పూజలు నిర్వహించారు. మంగళహారతులు ఇచ్చి, కొబ్బరికాయలతో పూజలు చేసి సమ్మక్క-సారలమ్మలకు పసుపు కుంకుమలు అప్పగించిన తంతు ఆసక్తికరంగా సాగింది. వనదేవతలకు పూజలు చేస్తున్న సమయంలో జంపన్న వాగు లో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు రెండు చేతులు పైకెత్తి అమ్మవార్లకు స్వాగతం పలికారు. దేవత రూపంలో పూజారులు సాష్టంగా నమస్కారాలు చేయగా వారిపై నుంచి పూజారులు నడిచి వెళ్లారు.

## ఎలగందల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీఓ విచారణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తేదీ. 29-1-2024 రోజున హెూదాలో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎలగందల్ ఎంపిటిసి మంద రమేష్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా ఎలగందల్ గ్రామంలో ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేయకున్నా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి 79,385/- రూ.లు. డ్రా చేసుకున్న వారి పైన తగిన చర్యలు తీసుకొని ప్రజల సొమ్ము కాజేసిన వారి నుండి రికవరీ చేయాలని,ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన విషయంలో గతంలో సస్పెండైన కారోబార్ మాడిశెట్టి అజయ్ కుమార్ మళ్లీ విధులకు హాజరవుతున్న విషయం మీద చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణాధికారిగా కొత్తపల్లి ఎంపీఓ శ్రీనివాస్ శుక్రవారం ఎలగందల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిటిసి మంద రమేష్ గౌడ్, ప్రస్తుత కార్యదర్శి గురవయ్యల సమక్షంలో అప్పటి పంచాయితీ కార్యదర్శి నాగరాజుని, కారొబార్ అజయ్ కుమార్ ని విచారించినారు. వారినుండి లిఖిత పూర్వకంగా వివరణ కోరినారు. విచారణ పూర్తయిన తర్వాత జిల్లా కలెక్టర్ గారికి తదుపరి చర్యలు నిమిత్తం రిపోర్టును అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు.

## అమ్మల దయతో ప్రజలు చల్లగా ఉండాలి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్:**



తెలంగాణ ప్రాంత ప్రజల ఆరాధ్య దేవతలైన సమ్మక్క - సారలమ్మ తల్లుల చల్లని దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల సమ్మక్క - సారలమ్మ జాతరను ఆయన తన సతీమణి శాలిని రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ లు సందర్శించి సమ్మక్క - సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను అప్పజెప్పుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ను ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, చైర్ పర్సన్ గందే రాధిక లకు స్వాగతం పలికి వారిని సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మక్క - సారలమ్మ దేవతల పట్ల ప్రజలకు అపారమైన విశ్వాసం, నమ్మకం ఉందని, వారు ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. మేడారం జాతర తర్వాత హుజురాబాద్ ప్రాంతంలో సమ్మక్క జాతర లు భక్తులతో కిటకిటలాడుతాయని అన్నారు. జాతర సందర్భంగా భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసిన కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, జాతర కమిటీ చైర్మన్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇష్టదేవతలైన సమ్మక్క సారలమ్మలను ప్రజలు వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించి క్షేమంగా ఇంటికి వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు మంద ఉమాదేవి, రమాదేవి, ముత్యం రాజు, ముక్క రమేష్, జెడ్పిటిసి సభ్యులు బక్కారెడ్డి, కేసిరెడ్డి లావణ్య, నాయకులు గందె శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, ఇమ్రాన్, రోశెందర్, మైకేల్, తులసి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జూపాకలో మంత్రి పొన్నంకు ఘన స్వాగతం

**- సమ్మక్కని దర్శించుకున్న మంత్రి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



మంత్రి పదవి అధిష్టించిన తర్వాత మొదటిసారిగా హుజురాబాద్ నియోజకవర్గం జూపాక గ్రామానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు, ఇంచార్జ్ ప్రణవ్ బాబులకు గజమాలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో టపాకాయలు కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రాచీన జాతరైన సమ్మక్క జాతరకు వెళ్లి సమ్మక్క - సారలమ్మలను దర్శించుకున్నారు. తులాభారం వేసి బంగారం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, జాతర కమిటీ చైర్మన్ దాసరి సదయ్య గౌడ్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పుష్పలత, హైమావతి, కిరణ్ రెడ్డి, ఎండి. అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దీవెనలతో ప్రజలంతా ఆయురోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**



సమ్మక్క - సారలమ్మ దేవతల దీవెనలతో ప్రజలంతా ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజక ˇవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలంలోని పోతిరెడ్డి పేట, కోర్కల్, చల్లూరు, గంగారం గ్రామంలోని సమ్మక్క - సారలమ్మ దేవతలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ దర్శించుకుని అమ్మ వార్లకు మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వనదేవతల పండగ అయిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల అనుగ్రహం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగానే ముందుకు వెళుతుందని, ప్రజల సమస్యలు తీర్చేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు రఘుపాల్ రెడ్డి, రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, పత్తి సమ్మిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జీడి దేవేందర్, సాహెబ్ హుస్సేన్, మేకల ఎల్లారెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, మాదాసి సునీల్, జడల శ్రీకాంత్ జైపాల్ రెడ్డి, మూల పుల్లారెడ్డి, సతీష్, రజాక్, గట్టయ్య, అనిల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దెలపై కొలువు తీరిన సమ్మక్క సారక్క

**- తల్లుల దర్శనంతో పులకించిపోయిన భక్తులు**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంతో పాటు మండలంలోని గుమ్లాపూర్, అర్నకొండ, రాగంపేట్ గ్రామాలలో కొలువైన శ్రీ సమ్మక్క- సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని భక్తులు పరవశించిపోయారు. శుక్రవారం తల్లులు ఇద్దరు కొలువు తిరగడంతో సమ్మక్క సారక్క మహా జాతర పరిపూర్ణం అయింది. వన దేవతలను దర్శించుకొనేందుకు భక్తులు ఉదయం నుండే బారులు తీరారు. కాగా భక్తులు నిద్ర చేసేందుకు, సేద తీరేందుకు జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున చలువ పందిళ్ళు, షామియానాలు ఏర్పాటు చేశారు. అలాగే మంచి నీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, దుకాణాలు ఏర్పాటు చేశారు.అయితే ప్రతి 2ఏళ్ల కు ఒక సారి వచ్చే సమ్మక్క సారక్క మహా జాతర శనివారం అమ్మ వార్ల వన ప్రవేశం తో సమ్మక్క సారక్క జాతర మహెూత్సవం ముగియనుంది.శుక్రవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో చొప్పదండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులతో పాటు పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న ఉదయనందన్ రెడ్డి

**సూర్య, వీణవంక**



మినీ మేడారంగా పేరుగాంచిన వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క - సారలమ్మ లకు జాతర కమిటీ ధర్మకర్త, యుప్ టీవీ అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి కుటుంబ సమేతంగా వన దేవతలు అయినా సమ్మక్క - సారక్క తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సమ్మక్క - సారలమ్మ కుంభమేళా అంటేనే అతిపెద్ద పండుగ అని, అందులో భాగంగా కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో పేరుగాంచిన మినీ మేడారం సమ్మక్క - సారలమ్మ గా పిలవబడే జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ నుంచి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. గత సంవత్సరం కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ ఈ సంవత్సరం ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని అన్నారు. ఈ జాతర విజయవంతం కావడానికి సహకరించిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని, మరోవైపు అన్ని రకాలుగా బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం ఎలాంటి సంఘటనలు జరగకుండా జాతరను సజావుగా సాగించిన పోలీసు సిబ్బందికి, జాతర కమిటీ సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## సమ్మక్క జాతర వద్ద ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం కోర్కల్ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరను పురస్కరించుకొని కీర్తిశేషులు కర్ర రాజిరెడ్డి ( రిటైర్డ్ పట్వారి), కీర్తిశేషులు కర్ర గోపాల్ రెడ్డి (లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం మాజీ చైర్మన్) ఇద్దరన్నదమ్ముల యాధిలో గణేష్ కళాబృందం మల్లారెడ్డిపల్లి వారి ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్కల్, నరసింహులపల్లి, మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, కనగర్తి, వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి చిన్నారులు తమ ఆట, పాటలతో భక్తులను అలరించారు. గణేష్ కళాబృందం వ్యవస్థాపకులు, కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ తమ ఆట, పాటలతో ప్రజలకు సమాజంలో జరుగుతున్న అరాచకాలు, అన్యాయలపై వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం ఏర్పాటుకు అవకాశం కల్పించిన కోర్కల్ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం, శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర చైర్మన్ కర్ర హారిణ్ రెడ్డి, కర్ర వినయ్ రెడ్డి, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గణేష్ కళాబృందం సభ్యులందరినీ దేవస్థానం చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి, కర్ర వినయ్ రెడ్డి, కమిటీ సభ్యులు కర్ర దేవేందర్ రెడ్డి (కోర్కల్ మాజీ సర్పంచ్ ) అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొలిపాక రామస్వామి, ముద్దసాని శ్రీనివాస్, బండారి సందీప్, రాజోజుల ఓంకార్, ముక్తవరం శ్రీధర్ ఆచార్యులు, గోనెల రమేష్, రామిడి శంకర్ రెడ్డి, మల్లారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్, కర్రే స్వామి, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల అప్రమత్తత... విఐపి లకు భద్రత

## - ప్రమాదాల నివారణలో వారి పాత్ర కీలకం - ఒత్తిడికి గురైతే అంతే సంగతి

**సూర్య జగిత్యాల**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఓఆర్ఆర్ పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యువాత పడ్డ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రైవర్ల అప్రమత్తతతోనే విఐపిలకు భద్రత సాధ్యం అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలతో ఎన్నుకోబడిన విఐపిలు నిత్యం వివిధ రకాల కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం వందల కిలోమీటర్లు ప్రయాణిస్తుంటారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు వింటూ వాటి పరిష్కార మార్గాలు చూపుతూ బిజీగా గడుపుతారు. తిరుగు ప్రయాణంలో అలసిపోయి తమ వాహనాల్లో చల్లటి ఏసీలో సెదధీరుతూ నిద్రలోకి జారిపోవడం పరిపాటి కాగా విఐపిల వెన్నంటే ఉండే వారి వ్యక్తిగత డ్రైవర్లు కూడా ఎల్లప్పుడూ మానసికంగా శారీరకంగా అలసిపోతుంటారు. దీంతో తిరుగు ప్రయాణాల్లో ఏమాత్రం ఆదమరిచి ఉన్న దారుణాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో విఐపి ల వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేవని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. జిల్లాలోని ఎండపల్లి



మండలం అంబారిపేట శివార్లలో ఈనెల 18న అర్ధరాత్రి ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్ వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో అడ్లూరికి గాయాలు కాగా ఆయన ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహప్రవేశం చేసి రాత్రి పొద్దుపోయే వరకు అక్కడే గడిపిన అడ్లూరి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. కాగా వీఐపీలను సురక్షితంగా వారి గమ్యాలకు చేరవేయడంలో డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. నిత్యం వాహనాలను సరి చూసుకోవడమే కాకుండా వారు మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీఐపీలను వారి గమ్యస్థానాల్లో చేర్చిన తర్వాత డ్రైవర్లు వీలైనంత రిలాక్స్ అవడంతోటే ప్రమాదాలు జరగవని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డ్రైవర్లు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న విఐపి లకు, విఐపిలకే కాకుండా రాష్ట్రానికి కూడా తీరని లోటు జరుగనున్న సంఘటన శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే మృత్యువాతతో స్పష్టమైందన్న వాదన వినిపిస్తుంది.

### మాసనికంగా ప్రశాంతంగా ఉండాలి

**డా. వాసాల శ్రీధర్, ఎం డి**



డ్రైవర్లు మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. వి ఐ పి ల కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం జరుగుతుంటాయి కావున వాటికి అనుగుణంగా వారి జీవన శైలిని మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన ఆహారం, తగినంత నిద్ర అవసరం. వాహనాల సామర్థ్యాన్ని కూడా నిత్యం పరి శీలిస్తూ ఉండాలి. ప్రయాణం సమయంలో ఉద్వేగానికి గురి కాకూడదు.

## అమ్మ వార్ల దయతోనే ప్రమాదం నుండి బయటపడ్డా

### - నిలువెత్తు బంగారంతో మొక్కు తీర్చుకొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దయతోనే రోడ్డు ప్రమాదం నుండి క్షేమంగా బయటపడ్డానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్ర వారం రాజారాం పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవానికి రాగా జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలేటి శైలెందర్ రెడ్డి, ఎంపిటిసి గాజుల మల్లేశం లు స్వాగతం పలికారు.ఆనంతరం అమ్మవార్ల ను దర్శించుకొని నిలువెత్తు బంగారం (బెల్లం) ను అమ్మవారికి సమర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దైవ సంకల్పం తనను కాపాడిందనీ, అన్నారు.ఉత్సవ కమిటీ తో భక్తులకు కావలసిన ఏర్పాట్ల పై చర్చించారు.జాతర లో భాగంగా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిసిసి అధికార ప్రతినిధి తాటి పర్తి శైలెందర్ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్,సామిశెట్టి రమేష్,గేల్లు శ్రీనివాస్, పూదరి రమేష్ ,గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి,మెరుగు మురళి, మ్యాకల సంతోష్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీని కలిసిన పద్మశాలీలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని భూపతిపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘ సభ్యులు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా తమ సంఘ సమస్యలను పద్మశాలి సంఘం నాయకులు జీవన్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా తమ సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా ఎమ్మెల్సీ స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జక్కుల రవీంధ ర్,తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్,బండి రాజయ్య, సతీష్, వెంకటేష్, జగదీష్, రాజు, వంశీ, రంజిత్, కట్టేకోల రాజ్ కుమార్,బండి నాగరాజు,వాసాల రాజు, కాంగ్రెస్ నాయకులు గుర్రం మహేందర్, శేఖర్, జక్కుల సాగర్ పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రములోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మెట్పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డు లను పరిశీలించారు.సిబ్బందికి వారి వారి విధుల గురించి తగిన సూచనలు ఇచ్చారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత గా ఉండాలని కోరారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు వారి భాదలను గుర్తించి తగిన న్యాయం చేయాలని, దోషులను వదిలి పెట్ట కుండా సరియైన శిక్షలు పడేవిదంగా కృషి చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ ప్రవీణ్ డీఎస్పీ వెంట ఉన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వా డి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణానికి చెందిన ఈర్నాల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు ఇటీవలే మెట్పల్లి దగ్గర వరద కాలువలో పడిచనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడుజువ్వాడి కృష్ణారావు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరి వెంట తిరుమల గంగాధర్, కొంతం రాజం ,చిట్యాల లక్ష్మీనారాయణ ,అందే మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

### - పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల టౌన్**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతు పలుకనున్నట్లు జగిత్యాల ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ స్వగృహంలో రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి పాల్గొని మద్దతు కోరారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి సురేష్ , ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్, రిటైర్డ్ ఎండోమెంట్ అధికారి ఊటూరి ప్రభాకర్ తో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.




## జగిత్యాల టౌన్ సీఐ నటేష్ సస్పెన్షన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల టౌన్ సీఐ నటేష్ సస్పెండ్ అయ్యారు. ఈమేరకు మల్టీ జోన్-1 ఐ.జి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి , క్రైం బర్కింగ్ ఆరోపణల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయ అధికారులు ప్రకటన వెలువరించారు. ఇటీవల జరిగిన సిఐల బదిలీల్లో నటేష్ జగిత్యాల నుండి బదిలీ కాగా ఆయన బదిలీ ఉత్తర్వులను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో ఆయన సస్పెన్షన్ పోలీసు వర్గాలను కలవరపాటుకు గురి చేసింది.

## పట్టుబడిన ఇసుకను వేలం వేసిన తహశీల్దార్

**సూర్య మేడిపల్లి**



గత రెండు నెలలుగా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను శుక్రవారం రోజు తహశీల్దార్ కార్యాలయం లో వేలం పాట ద్వారా వేలం వేయగా కొల్లూరి రాజు,మార్గం నర్సారెడ్డి లు వేలం పాటలో పాల్గొనగా, మార్గం నర్సారెడ్డి 15000/బిరూపాయల వేలం పాటతో ఇసుక ను తీసుకొన్నట్లు తహశీల్దార్ వసంత తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జగిత్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఏనుగుల సత్యనారాయణ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతను కలిసి పూల మొక్కను అందించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న సత్యనారాయణ ఉన్న సత్యనారాయణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా గెజిటెడ్ స్థాయి అధికారులు కృషి చేయాలని సూచించారు.



## నేటి నుండి భీమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన భీమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా భీమేశ్వర స్వామి అర్చకులు,యూత్ సభ్యులు ఆలయాన్ని మహోత్సవాలకు ముస్తాబు చేశారు.శనివారం నుండి ప్రారంభం మయ్యి సోమవారం వరకు జాతర మహోత్సవాలు జరగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం,ఆదివారం స్వామి వారి దర్శనం,అన్నదానం,రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు,సోమవారం రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరగనున్నట్లు వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ఉత్సవాలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.జాతరలో భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు తెలిపారు.

# అమ్మవార్లకు ఎమ్మెల్యే విజయ రమణారావు ఎత్తు బంగారం

### - మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తులాభారంతో సమ్మక్క సారల మ్మలకు బంగారం చెల్లించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి దంప తులు మొక్కులు చెల్లించుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పులి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా శుక్రవారం ప్రత్యేకంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఆహ్వానించి మంగళ హారతులతో స్వాగతించి, పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయ



రమణారావును స్థానిక నాయకులు గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు అధిక మెజార్టీతో విజయం సాధిస్తే ఆయన ఎత్తు బంగారం చెల్లించి మొక్కులు చెల్లించుకుంటానని సమ్మక్క సారలమ్మలకు మొక్కుకున్నానని, ఆ మొక్కులను చెల్లించుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఎంపీటీసీ రావి సదానందం,నాయకులు అంతటి అన్నయ్య గౌడ్,ఎండి మునీర్, గాజన వేన సదయ్య, డొంకెన మొగిలి, ఈద సత్యనారాయణరెడ్డి, బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసి సతీష్, చేతి ధర్మయ్య, బాలే సమ్మయ్య, గాజుల మోహన్, మేడిఅశోక్ గౌడ్, కాల్వ వేమారెడ్డి, ముస్కు మధుకర్, అనుముల రాజిరెడ్డి, చీరఒదేలు, రామచంద్రం, రహీం, రమేష్, సాయి, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.




## 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

### -ఆర్డీఓ హనుమా నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకొని మంచి పాలకు లను ఎన్నుకోవాలని మంథని ఆర్డీవో హనుమానాయక్ పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గ క్యాంపస్ అంబాసిడర్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం మంథని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిధిగా ఆర్డీవో హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు ఒక వజ్రాయుధమన్నారు. ఓటు నమోదుకు ప్రత్యేక ఆప్ల ఉన్నాయని, ఫారం 6 ద్వారా సైతం నమోదు చేసుకోవాలన్నారు. క్యాంపస్ అంబాసిడర్లకు ఓటు చేయించుకొనే నమోదు సహయ వారు సహకారాలు అందించాలన్నారు. అలాగే చుట్టు ప్రక్కల వారిని సైతం ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఓటు ఎలా నమోదు చేసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామగిరి తహసిల్దార్ రాంచందర్రావ్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, అంబాసిడర్లు ఇ సాయి, కె సాయిగీత, ఎస్ జాస్మిన్, జె విష్ణు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నల్ల జెండాలతో నిరసన

**సూర్య-గోదావరిఖని:**



దేశంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న పాశవిక దాడులను వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో స్థానిక లేబర్ కోర్టు వద్ద ఉన్న పైలాన్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ వద్ద రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తమ ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతున్న రైతులపై దాడులు జరుగుతుంటే దేశం ఎలా పురోగమిస్తుందని ప్రశ్నించారు. మన దేశ రైతులపై బిజెపి పార్టీ ప్రభుత్వం చేసిన క్రూరమైన దాడిని వారు ఖండించారు. ఈ ఘర్షణలో 22 ఏళ్ల యువరైతు మరణించడం బాధాకరమని అన్నారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఈ.నరేష్, ఏ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, ఎన్సీ.బాబు, కె.ధర్మేందర్, రాజేశం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## గద్దెలపై కొలువుదీరిన వన దేవతలు

### - భక్త జనసంద్రంతో నిండిన నీరుకుల్ల జాతర

**సూర్య: సుల్తానాబాద్:**

వనం విడిచి జనం లోకి వచ్చిన వన దేవతలు సమ్మక్క సారలమ్మ లు గద్దెలపై కొలువుదీరారు. మండలం లోని నీరుకుల్ల లో బుధవారం బిడ్డ సారలమ్మ గద్దెకు చేరుకోగా, గురువారం సమ్మక్క గద్దెపై కొలువు తీరింది. రంగ నాయకుల గుట్ట నుండి కోయ పూజారులు కుంకుమ భరణి లో వన దేవతలకు తీసుకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంగణంలో సమ్మక్కసారలమ్మ లు గద్దె లకు చేరుకోవడంతో శివ సత్తుల పోనకాలు, డప్పు చప్పుళ్ళు తో మారుమ్రోగింది. భక్తులు వేల సంఖ్యలో తరలి వచ్చి నిలువెత్తు బంగారం సమర్పించుకుని దేవతలను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. నీరుకుళ్ళ జాతర భక్త జన సంద్రం తో నిండిపోయింది. శుక్రవారం వన దేవతలకు దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బంది మారింది. దాదాపు 2 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. సిఐ జగదీష్, ఎస్సైలు విజేందర్, వినీత, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ లో పాల్గొని భక్తులకు దర్శనం లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.



## జడ్చర్లలో రాష్ట్రస్థాయి అండర్ -14 క్రికెట్ పోటీలు

### -26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్(ఎస్.జి.ఎఫ్.టి.ఎస్) అండర్-14(బాలురు) క్రికెట్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ టి ఎస్ సెక్రటరీ డాక్టర్ కే. రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కొమరోజ్. శ్రీనివాస్ తెలిపారు. 67 వ ఎస్ జి ఎఫ్ టి ఎస్ క్రికెట్ పోటీలు ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తారు. గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ టి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో జరిగాయి. ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా( కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల) నుండి రాష్ట్రస్థాయి పోటీలకు క్రికెట్ టీంను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి పల్లె సాక్షిత్ రావు,ఎస్.కే సాదిక్, ఎం.డి తాజొద్దిన్, అర్.చిరు వెంకట ప్రసాద్, కే. కౌశిక్, అర్. ఆశ్రిత్, సి.హెచ్ రక్షిత్ లు, కరీంనగర్ జిల్లా నుండి ఎం.డి ఆఫ్రిద్, ఏ.సిద్దార్థ, ఏ.అరవింద్ లు, సిరిసిల్ల నుండి జీ.శివనాగ్, డి.చరణ్ తేజ్, జే.నవదీప్, పి.ఈశ్వర ప్రసాద్ లు, జగిత్యాల జిల్లా నుండి పి.రాహుల్, ఉన్నత్ శౌర్య లు, స్టాండ్ బై ప్లేయర్స్ గా అత్యున్నానంద శశ్రీ, పి.హర్షిత్, లవన్, కే. అజయ్ చంద్ర లు సెలెక్ట్ అయ్యారు.

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

### - పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు.. చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**01 సూర్య మంథని రూరల్**

మంథని బీజేపీ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ రావుల రాంనాథ్మాట్లాడుతూ శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండం, మంథని నియోజకవర్గలలో ప్రారంభం మవుతున్న విజయసంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు, ఈ యాత్ర లో ముఖ్య అతిధులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొంటారు, మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, గల్లీ లో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీ లో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారు, సాధ్యం కాని హామీలు, జుట మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వెతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణ ఇకా ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానలతో సంచలన విజయం సాధిస్తుందని, అన్నారు... ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కామోహన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండాపాక సత్యప్రకాష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, బి ఎస్ ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండల ఇంచార్జ్ మట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారలమ్మ జాతరలో వైద్య సేవలు....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతుపేట గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర లో రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సేవలు అందించారు . జాతర కు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు రోజులుగా వైద్య శిబిరం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధూష, హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎంలు జ్యోతి , సరోజ ఆశ కార్యకర్త విజయలక్ష్మి లు ఉన్నారు .

## సమ్మక్క - సారలమ్మ లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతుని పేట తురకల మద్దికుంట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ వనదేవతలు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దర్శించు కున్నారు. ఈ సందర్భంగా జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,తన ఎత్తు బంగారం (బెల్లం) మొక్కులు సమర్పించారు. ఆయన వెంట కమిటీ ఛైర్మెన్ పోల్సాని సుధాకర్ రావు సింగిల్ విండో ఛైర్మెన్ మాదిరెడ్డి నరసింహా రెడ్డి,రమాకాంత్,మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, మేకల లక్ష్మణ్,మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దామ కనుకయ్య,భయ్య కొమురయ్య, ధర్మపురి, బండి సతీష్, డైరెక్టర్ మేకల కుమార్, కిట్టు యాదవ్, నర్సింగం, ఆరెపల్లి రఘు, నూనె మల్లయ్య ,మేకల శ్రీనివాస్,కమిటీ సభ్యులు, తురకల మద్దికుంట జాతర కమిటీ ఛైర్మన్ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య మాజీ ఎంపీటీసీ రాము మాజీ సర్పంచ్ జయప్రద సంజీవ రెడ్డి, సందనవేణి తిరుపతి, లక్ష్మీ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటయ్య, కోశాధికారి హనుమంతు, దాడి రాజయ్య ,కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని యువత, ప్రజలు అందరూ సద్వినియోగా పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరీ రాజు, తహసిల్దార్ సుమన్, ఎంపీడీఓ లలిత, ఎంపీవో వేణు మాధవ్, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ సర్పంచ్ బక్కారావు, ఎంపీటీసీ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం రోజున %×ణూజ% సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, తహశీల్దార్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, సమస్యలకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడానికి అన్ని ఏర్పాట్లు పరిశీలించి సూపరింటెండెంట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యుత్, ఫ్యాన్స్, డ్యూయల్ డెస్క్, త్రాగునీరు, టాయ్లెట్, తదితర మౌలిక సదుపాయాలు



కల్పించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. జిల్లాలో 29 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14,542 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఆర్డీవోలు తమ పరిధిలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించాలని, సీసి కెమెరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు పరిశీలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలను స్థానిక మునిసిపల్, గ్రామ పంచాయతీ లలోనీ పారిశుధ్య పనివారలతో సక్రమ పరచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్స్, గాడ్జెస్ అనుమతించ బోమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్ళే ప్రతీ విద్యార్థిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్మ్ పోలీసు సిబ్బందిని సమకూర్చాలని, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జవాబు పత్రాలను పోలీసు ఎస్కార్ట్ సహకారంతో పోస్ట్ ఆఫీస్ లకు తరలించి, సక్రమంగా గమ్యస్థానానికి చేర్చాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి నారాయణ, ఆర్డీవోలు రాజేశ్వర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు చీఫ్ సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో అగ్ని ప్రమాదం

## - విలువైన వస్తువులు, నగదు దగ్ధం

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల సత్యనారాయణ టింబర్ డిపో ఎదురుగా మూడు అంతస్తుల భవనంలో శుక్రవారం విద్యుత్ ఘాతంతో అగ్ని ప్రమాదం జరిగింది. పుల్లూరి భద్రయ్య కు చెందిన భవనంలో బోర్నపల్లికి చెందిన నాంపల్లి సుమన్ అనే అర్ఎంపి అద్దెకుంటున్నాడు. శుక్రవారం తన స్వగ్రామం బోర్నపల్లి అహల్య నగర్ లో ఇటీవల సొంత ఇల్లు కట్టుకొని త్వరలో గృహప్రవేశం చేయనుండగా సమ్మక్క – సారలమ్మ మొక్కు చెల్లించుకునేందుకు భార్య, ఇద్దరి పిల్లలతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. విద్యుత్ ఘాతం జరిగి ఫ్రిడ్జ్ లో మంటలు చెలరేగి ఇంట్లోని విలువైన ఫ్రిడ్జ్, బీరువా, మంచాలు, నలుగురి బట్టలతో పాటు బీరువాలో 4 లక్షల 30 వేల నగదు, మూడు తులాల బంగారం మంటలకు ఖాళీ బూడిద అయిపోయాయి. ఇంటి చుట్టు తలుపులు, కిటికీలు వేయడంతో పెద్ద ఎత్తున మండల చెలరేగే వరకు చుట్టుపక్కల ఎవరికి తెలియ రాలేదు. మంటల వేడికి కిటికీ అద్దాలు పగిలి పొగలు బయటికి రావడంతో చుట్టుపక్కల వారు గమనించి బాధితుడు సుమన్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అలాగే స్థానిక ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఇంట్లో ఎవరూ లేకపోగా బంగ్లా కింది భాగంలో ఇరువురు ఉండగా మంటల వేడిని గ్రహించి బయటికి పరుగులు తీశారు. అగ్ని ప్రమాదం వల్ల సుమారు తొమ్మిది లక్షల నష్టం జరిగిందని బాధితుడు సుమన్ తెలిపారు.



# ఆమ్మల దర్శనానికి... పోటెత్తిన భక్తులు

## - సమ్మక్కను దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య, హుజురాబాద్**



కోరిన వారికి కొంగు బంగారమైన సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెలపై కొలువు తీరడంతో ఇద్దరు తల్లులను కనులారా చూడడానికి మొక్కులను అప్పజెప్పడానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్దగల సమ్మక్క సారలమ్మ జాతర వద్ద భక్తుల తాకిడి పెరిగింది. బిడ్డ సారలమ్మ తల్లి సమ్మక్క లు జాతర స్థలానికి రావడంతో భక్తులు కుటుంబ సమేతంగా దర్శనానికి తరలివచ్చారు జంపన్న వాగు వద్ద కొబ్బరికాయ కొట్టి జాతర లో అడుగుపెట్టినట్లుగా భావిస్తారు అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుకున్న. మొ క్కు ప్రకారం తమ ఎత్తు బంగారాన్ని అమ్మవార్లకు సమర్పిస్తారు మరికొంతమంది తమ తలనీలాలను సమర్పించుకున్నారు. ఎదురుకోళ్లను ఇస్తూ మల్లొచ్చే జాతరకు తమ కోరికలు పూర్తి చేస్తే ఏం చేస్తాము ముడుపు కట్టుకున్నారు. ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేశారు ముఖ్యంగా దేవాదాయ, మున్సిపల్, వైద్య, ఆరోగ్యశాఖ ,పోలీస్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి ఇతర డైరెక్టర్లతో కలిసి వాలంటీర్ల సహాయంతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. శుక్రవారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దంపతులు ప్రణాళికా సంఘ మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ లు ప్రత్యేకంగా సమ్మక్క దర్శనానికి వచ్చి మొక్కులను అప్ప చెప్పుకున్నారు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పర్యవేక్షించారు.

# సారు నాకు జీతం ఇప్పియ్యరూ.!

## - ఆరు నెలలుగా అందని వేతనం - అవస్థలు పడుతున్న ఆసుపత్రి సిబ్బంది రాజవ్వ

**సూర్య, రాయికల్ 4**

ఏళ్ల నుండి ఎట్టి సాకిరి చేస్తున్నా.. ఆసుపత్రిలో ప్రజలందరికీ సేవ చేస్తున్న..పొట్ట కూటి కోసం చేస్తున్న ఆస్పత్రిలో పని,నా పొట్టను నింపేందుకు పాటుపడతలేదయ్యా..ఆరు నెలల నుండి వేతనం అందక అవస్థలు పడుతున్నాను సారు,మీరన్న అధికారులకు చెప్పి జీతం ఇప్పియ్యరు అంటూ ఆవేదనతో ఆర్థించిన ఆస్పత్రి సిబ్బంది రాజవ్వ. వివరాల్లోకి వెళ్తే రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్ గా పట్టణానికి చెందిన పల్లికొండ రాజవ్వ పనిచేస్తున్నది. ఏళ్ల నుండి చాలీచాలని వేతనంతో, తనకు ఎప్పటికైనా ఆసుపత్రిలో పర్మినెంట్ గా ఉద్యోగం వస్తుందని ఆశతో వందల రూపాయల వేతనం తన ఉద్యోగాన్ని ప్రారంభించిన రాజవ్వ నేటికీ చాలీచాలని వేతనంతో ఆస్పత్రిలో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటుంది.కాగ రాజవ్వకు ఉద్యోగం పర్మినెంట్ కాకపోగా వచ్చే ఆ కాస్త వేతనం కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో, తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. జీతం వస్తే తప్ప



తమ కుటుంబం గడవని పరిస్థితి నెలకొన్నదని, కుటుంబ పోషణ కోసం అప్పులు చేసి మరీ నిత్యవసర సరుకులు కొనుక్కొని కుటుంబాన్ని పోషించడం జరుగుతుందని రాజవ్వ కన్నీటి పర్యంతం అయింది.ఇట్టి విషయమై సంబంధిత ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిని వివరణ కోరగా వీరు మా పరిధి కింద రారు అని,వారి జీతాలు డిఎంహెచ్వో పరిధికింది వస్తారని వివరణ ఇచ్చారు. అనంతరం ఇట్టి విషయం జిల్లా వైద్యాధికారి శ్రీధర్ ను వివరణ కోరగా రాజవ్వ రాయికల్ ఆసుపత్రిలో ఏళ్ల నుండి పనిచేస్తున్న ది వాస్తవమేనని, రాజవ్వ రోజువారి వేతన పరిధి కింద పనిచేస్తున్నందున, వారికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తే,అట్టి నిధుల నుండి వారికి వేతనాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్ రాగానే రాజవ్వకు వేతనం వస్తుందని ఆయన వివరన ఇచ్చారు. కాగ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు ఏ పరిధికింద వస్తాయో,ఏ అధికారులు చెల్లిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# రామగుండం నగరానికి రూ.100 కోట్ల నిధులు

## -నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీయుఎఫ్ ఐడిసి) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కృషి ఫలితంగా రూ.100 కోట్ల నిధులు రావడం గొప్ప విషయమని, ఇట్టినిధులతో రామగుండం నగరం అభివృద్ధికి చిరునామాగా మారే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా సత్కరించారు. తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు, మడిపల్లి మల్లేష్, కొప్పుల శంకర్, విజయ్, మలెం మధు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎంపీపీ, జెడ్పీటీసి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్, పెద్దరాతుపల్లి ,పెగడపల్లి గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ లను ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, జెడ్పీటిసి వంగల తిరుపతి రెడ్డిలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదముతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, తమ పిల్లా పాపలు చల్లగా ఉండాలని వనదేవతలను వేడుకున్నట్లు తెలిపారు. పెద్దరాతుపల్లిలో జడ్పీటిసి తిరుపతిరెడ్డి తో పాటు పలువురిని గ్రామ మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్, సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ లు చాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట నాయకులు గొడుగు రాజ కొమురయ్య, ఆడెపు రాజు, కదురు సతీష్, జంగ శ్రీనివాసరెడ్డి, దొమ్మటి శ్రీనివాస్, నూనేటి కుమార్ దూపం సంపత్ తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే....

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలం లోని హనుమంతుని పేట గ్రామంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవార్లను కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నుగ్గిళ్ల మల్లయ్య,అంతటి అన్నయ్య గౌడ్,సందనవేణి రాజేందర్,ధన్యక్ దామోదర్ రావు,సయ్యద్ మస్రత్,చిలుక సతీష్,గన్నమనేని తిరుపతి రావు, గుజ్జుల కుమార్, అమీరిశెట్టి సతీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జాతర కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, బండి సతీష్, వాసు, శ్రీనివాస్, శ్రవణ్, లింగరావు , ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెర రాజిరెడ్డి, రమణారెడ్డి లా పై నెగ్గిన అవిశ్వాసం

**సూర్య- ముత్తారం**



ముత్తారం మండల సహకార సంఘం బీఆర్ఎస్ చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి, వైస్ చైర్మన్ రమణారెడ్డిల పై అవిశ్వాసం వీగేనా నెగ్గిన అనే ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. చైర్మన్, వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గించుకున్నారు. ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ రమణారెడ్డి పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు సబ్ రిజిస్టర్ ప్రకటించారు. పది మంది ఓటింగ్ తో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించారు. చైర్మన్ ను ఎన్నుకునే వరకు తాత్కాలిక చైర్మన్ గా మద్దెల వెంకట లక్ష్మిని, వైస్ చైర్మన్ గా అల్లం గోవర్ధన్ లకు అధికారాలు ఇచ్చినట్లు జిల్లా డిప్యూటీ జిల్లా సహకార సంఘం అధికారి బి రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అవిశ్వాసం నెగ్గించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనవసర ఆపరేషన్ చేస్తే చర్యలు తప్పవు

## - ప్రైవేటు ఆసుపత్రులను హెచ్చరించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అవసరం లేకున్నా ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రైవేటు ఆసుపత్రిలో యాజమాన్యాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత హెచ్చరించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గైనకాలజీ సేవలు అందిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులను డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాముల తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన ప్రసూతి సేవల వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ మొదటి కాన్పు కూడా ఆపరేషన్లు చేయడం సరియైన పద్ధతి కాదు అని, అవసరమైతేే తప్ప ఆపరేషన్ చేయకూడదని అన్నారు. నిజంగా అవసరమైన వారికి మాత్రమే ఆపరేషన్ నిర్వహించాలని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి సూచించారు. జిల్లాలోని డెలివరీలు చేసే గైనకాలజిస్టులతో పలుసార్లు సమావేశం ఏర్పాటు చేసి ఆపరేషన్లను వీలైనంత



వరకు తగ్గించాలని ఆదేశించినట్టు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కాన్పు కోసం ఆపరేషన్ చేయడం వలన తల్లి బిడ్డ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని,ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బు కూడా చాలా వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. అవసరం లేకున్నా గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ ద్వారా డెలివరీలు చేసినట్లు గుర్తించినట్లయితే అలాంటి ఆసుపత్రి పర్మిషన్ రద్దు చేయబడుతుందని డాక్టర్ రజిత హెచ్చరించారు. గర్భిణీ స్త్రీలు తమ గ్రామంలోని ఆశాల ద్వారా లేదా ఏఎన్ఎం సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మంచి ఆహారం తీసుకుంటూ రక్తం పెరగడం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఉచితంగా మందులు తీసుకుంటూ అలాగే గర్భిణీ స్త్రీలు చేయవలసిన కొన్ని ప్రత్యేక ఎక్సర్సైజ్ లను చేయడం ద్వారా ఆపరేషన్ లేకుండానే సాధారణ కాన్పు సాధ్యమవుతుందని, తద్వారా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో కూడా సాధారణ కాన్పు తోపాటు అవసరమైన వారికి ఆపరేషన్ ద్వారా కూడా కాన్పు చేస్తున్నారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాన్పు సమయంలో జిల్లా ఆసుపత్రికి రావడానికి 24 గంటలు 108 అంబులెన్స్ సర్వీసులు వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే నర్సింగ్ సూపరింటెంట్ 9866503107 కు కాల్ చేసి సహకారం పొందాలని అన్నారు.




## మృతుడి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆర్థిక సహాయం

**సూర్య బోయిన్పల్లి**

బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన ఆరెపల్లి రాజయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మూడు రోజుల క్రితం కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు. మృతుడు చాల పేదకుటుంనికి చెందినవాడు. అనంతపల్లి గ్రామంలోని హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్" సభ్యులందరు కలిసి మానవత దృప్పథంతో కుటుంబానికి చేదోడు వాదోడుగా మేముంటామని 7500 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినారు. ఇట్టి సభ్యులు అనంత పల్లి లో 10 సంవత్సరాలుగా పేదకుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పేదవారిని ఆదుకుంటున్నందుకు వారి సేవా ను మెచ్చుకుంటూ వారందరికి అభినందనలు ధన్యవాదములు తెలిపారు..

## రోడ్డు ప్రమాదంలో ప్యాక్స్ డైరెక్టర్ మృతి

### - అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రసమయి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూర్ గ్రామానికి చెందినబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇల్లంతకుంట ప్యాక్స్ డైరెక్టర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం కరీంనగర్ (కమాన్ పూర్)వద్ద గుర్తు తెలియని కారు ఢీకొట్టింది.తీవ్ర గాయాలుపాలు కాగా హస్పటల్ లో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు.పొత్తురులో శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరమార్శించి, మృతదేహానికి పూల వేసి నివాళులు వేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. జడ్ పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ రోండ్ల తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, ఎంపిటిసి లు పట్నం అశ్విని శ్రీనివాస్,ఓగ్గు నర్సయ్య యాదవ్,మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్,డైరెక్టర్లు నాయిని నవీన్ కుమార్, గన్నరం వసంత నర్సయ్య,మాజీ డైరెక్టర్ వోల్లాల వెంకటేష్,నాయకులు కే వి ఎన్ రెడ్డి, కట్ట వెంకట్ రెడ్డి, మీసరగండ్ల అనీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదుపై అవగాహన

### -స్వీప్ ఆద్వర్యంలో శిక్షణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఓటు హక్కు నమోదుపై శుక్రవారం స్వీప్ ఆద్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత సమావేశ మందిరంలోని ఆడిటోరియంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్స్, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, వ్యవసాయ, నర్సింగ్, ఐటీఐ కళాశాలల నుంచి ఎంపిక చేసిన క్యాంపస్ అంబాసిడర్ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వోటర్ హెల్ప్ లైన్ యాప్ లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయసు, ఆన్లైన్, ఆఫ్ లైన్ లో ఓటు హక్కు ఎలా నమోదు చేయాలి, ఫారం నెంబర్ 6,7,8 వినియోగం, ఓటు హక్కు నమోదులో తరచూ చేసే తప్పులు ఎలా నివారించాలనే అంశాల పై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో 18 ఏండ్ల వయసు నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేశ్ కుమార్, ఏపీడీ ఆఫీసర్ నరసింహులు, డీఎంఎల్టీ మహేందర్ రెడ్డి, అధికారులు రెహమాన్, బీఎల్ఓలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మల జాతర ఉత్సవాల్లో ఎంపిపి

**సూర్య.ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలకేంద్రంలో, వంతడుపుల గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల జాతర ఉత్సవాల్లో ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వార్ల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్లతో కలెక్టర్ సమావేశం


**04 సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలోని తహసీల్దార్లతో కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం సమావేశమయ్యారు. ఓటరు జాబితా, పెండింగ్ కోర్టు కేసులు, మీ సేవ అప్లికేషన్స్, ప్రభుత్వ భూముల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్, చనిపోయిన వారి ఓటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు తొలగింపు పై సమాచారం ఉండాలని, జాబితాలో మరోసారి చూసుకోవాలని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉంచవద్దని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ నమోదుపై ఆరా తీశారు. వివిధ ప్రభుత్వశాఖల వద్ద ఉన్న భూముల వివరాలు పక్కాగా, సర్వే నెంబర్లతో సహా ఉండాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీఈఓ రమేష్ కుమార్, టెక్స్ టైల్స్ ఏడీ సాగర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఘన నివాళులర్పించారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు ఘన నివాళులర్పించారు.ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటని ఆమె కుటుంబానికి భగవంతుడు మనో దైర్యం ఇవ్వాలని ఈసందర్భం గా జిల్లా పార్టీ పక్షాన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.అతి చిన్న వయసులోనే ప్రజాదరణ పొంది ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి లాస్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మ్యాన.రవి,కుంబాల మల్లారెడ్డి,ఎండీ సత్తార్,కమ్మరి రాజారాం,గౌరినేని నారాయణ రావు, మాట్ల మధు,పోచావెని ఎల్లయ్య,పాతూరి రాజిరెడ్డి, ధ్యానబోయిన రాజేందర్,బూర తిరుపతి,మహేష్,శ్రీనివాస్, వేముల గంగాధర్, మాదసు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2024-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులాల బాల, బాలికలు ఆసక్తి గలవారు తమ దరఖాస్తులు మార్చి 11 లోపు సమర్పించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగ్రైలేశ్వర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు రెండు సీట్లు కేటాయించడం జరిగిందని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి ప్రవేశం కొరకు 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మద్య జన్మించి ఉండాలని, తల్లిదండ్రులు వార్షిక ఆధాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఒకటిన్నర లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు.



## ఆధ్యాత్మిక చింతనతో మనసు ప్రశాంతత.

### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

**సూర్య కోనరావుపేట**

ఆధ్యాత్మిక చింతనతో మనసు ప్రశాంతత కలుగుతుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నాడు.శుక్రవారం కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు వెంకటేశ్వరుని కృపతో సుఖ సంతోషంగా ఉండాలని,పంటలు బాగా పండి అబివృద్ధి చెందాలని మొక్కులు చెల్లించారు.ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరికి మనసు ప్రశాంతత కలుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమ పూజ,నైవేద్యం,అన్నదాన కార్యక్రమాలు ఆలయ కమిటీ ఛైర్మన్ చీటి రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, కార్యదర్శి బైరగొని నందు గౌడ్,కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,బైరగొని శ్రీనివాస్ గౌడ్,పల్లం నర్సయ్య,సంజీవ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వనదేవతలకు పూజలు దర్శించుకున్న ప్రముఖులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని శివంగలపల్లి గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. కోయ పూజారులు గద్దెలపై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు ఉదయం నుంచే దర్శనానికి బారులు తీరి బెల్లం నైవేద్యాలను అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు,ఎంపీపీ చంద్రయ్య గౌడ్,ఎంపిటిసి చారి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ సర్పంచులు పోకల రేఖ,శివంగల సురేష్,నర్సయ్య, నాయకులు రాఘవరెడ్డి,రమణారెడ్డి,కాసర్ల రాజు సంతోష్,శివతేజరావు, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భక్తజనంతో పోటెత్తిన జాతర

**-గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే రీతిలో జాతర -ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి పవిత్ర గోదావరి నది ఒడ్డున జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర శుక్రవారం భక్తజనంతో పోటెత్తింది. కోర్కెలు తీర్చే తల్లుల దర్శనానికి మినీ మేడారంగా పిలవబడుతున్న ఇక్కడి జాతరకు తండోపతండలుగా భక్తులు కదిలారు. ఈ జాతరలో తొలిఘట్టమైన వనదేవతలు గద్దెలపైకి చేరే ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన జనంతో కీకారణ్యం ఉన్న ప్రాంతం ఒక్కసారిగా జనారణ్యమైంది. శివసత్తుల పూనకాలు, పొర్లు దండాలు, బెల్లం ఘుమఘుమలు, బంగారం మొక్కులు..! గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే వనదేవతల పండగ సమ్మక్క-సారలమ్మ జాతర శుక్రవారం కోలాహలంగా సాగడం కనిపించింది. వనంలో ఉన్న దేవతలు.. జనం మధ్యకు రావడంతో జాతరకు పూనకం పుట్టింది. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సల్లంగా సూడు తల్లీ అంటూ భక్తులు అమ్మవార్లకు బంగారం(బెల్లం), పసుపు, కుంకుమ సమర్పిస్తున్నారు. శివసత్తులు ఓడిబియ్యం, చీరే సారెలతో తల్లుల ముందు ప్రణమిల్లుతున్నారు. రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ జాతరలో ప్రతి ఘట్టం.. గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతోంది. జాతర కోసం దేవాదాయ, పోలీసు, రెవెన్యూ,



రామగుండం నగరపాలక సంస్థ కు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. భక్తులకు పార్కింగ్ ఇతరత్రా చిన్న, చిన్న సమస్యలు ఎదురైనప్పటికీ, తాగునీరు, వసతి, పారిశుధ్య సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు చెబుతున్నారు. గోదావరిఖని పట్టణ శివారు తో పాటు, గోలివాడ లో జరుగుతున్న వన దేవతల జాతర సందర్భంగా ఏక్కడ కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా తన సూచనల ప్రకారం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.





## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య జమ్మికుంట**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని కమనీయంగా జరిపారు పలువురు దంపతులు కన్యాదాతలుగా కళ్యాణం లో పాల్గొన్నారు ఆలయ అర్చకుల వేదమంత్రాల సాక్షిగా జరిగిన కళ్యాణానికి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు స్వామి వారికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కళ్యాణం లో,కౌన్సిలర్ జుగురు సదానందం దంపతులు ఆలయ అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య శంకరపట్నం**



మండలంలోని కేశవపట్నం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని శుక్రవారం నాడు కరీంనగర్ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సమ్మక్క సారలమ్మ వనదేవతలకు గద్దెల వద్ద పసుపు బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు, అక్కడి నుంచి మండలంలోని కొత్తగట్టు గ్రామంలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వనదేవతలైన సమ్మక్క సారలమ్మ దీవెనలతో శ్రీ మత్స్యగిరి స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలకు పాడిపంటలు అభివృద్ధి చెందాలని ప్రజలు ఆరోగ్యం గా ఉండాలని జాతరలో అమ్మవారి తల్లులను మత్స్య గిరేంద్ర స్వామి వారిని మొక్కుకుంటున్నానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట మైపాల్ సతీష్ రెడ్డి మేకల కుమార్, యూత్ నాయకులు నాంపల్లి ఆదిత్య, నాంపల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

# అక్రమ భూదందాలపై ఉక్కు పాదం

**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**సూర్య, హుజురాబాద్**
గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో నడిచిన అక్రమ భూదందాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ఇంతకు ముందు జరిగిన అనేక భూఆక్రమణలపై ఆరోపణలు వస్తున్నాయని, కొంతమంది నాయకులు ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమించినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు



తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందని అన్నారు. గతంలో జరిగిన అనేక అక్రమాలను బయటకు తీస్తూ ప్రజలకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన చేస్తున్నదని అన్నారు. ప్రజాహితమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయించిన వారికి మెరుగైన సేవలు చేసే వారికి మరిన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ఏది ఏమైనా అంతిమంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేయడానికి ఉందని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, నాయకులు తుమ్మేటి సమ్మి రెడ్డి, కొల్లూరి కిరణ్, దాసరి సదయ్య గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**
మత్స్యకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మిడ్ మానెరు ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్ పెంపకంపై అవగాహన సదస్సును అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకం గూర్చి వీడియో ద్వారా వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తెలిపారు.ముంపు గ్రామాల బాధితులకు ఇది సువర్ణ అవకాశం అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో స్థానిక మత్స్య కారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడిదారుల మద్దతుకేనా విజయ సంకల్పయాత్ర

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**
పెట్టుబడిదారుల మద్దతుకేనా విజయ సంకల్పయాత్ర అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మద్దతు ధర కు చట్టభద్దత కల్పిస్తే రైతు మద్దతూ ధర పొందే అవకాశం ఉంటుందన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి లో రైతులకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం దే అని స్పష్టం చేశారు. దేశం అంబానీ,ఆదాని ల కోసం ఉందా లేదా రైతుల కోసమా అన్నారు. అంబానీ,ఆదానిలాంటి పెట్టుబడిదారులకు ఎన్ పి అకౌంట్ల ద్వారా రుణవిముక్తులను చేశారు రైతుల ను రుణవిముక్తులను చేయరా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కొరకు ఇబ్బంది లేకుండా 100 రోజుల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రవేశపెట్టిందని, దీనిని వ్యవసాయ రంగానికి అనుబంధం చేయాలి అన్నారు. ముత్యం పేట చెక్కర ఫ్యాక్టరీ ఆస్తులు అమ్మకుండా చెక్కర ఫ్యాక్టరీ ని పునరుద్దరస్తామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో బోధన్ లో చెక్కరఫ్యాక్టరీ పై కమిటీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు గిరి నాగ భూషణం, దుర్గయ్య, సిరాజుద్దీన్, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో పీఎఫ్ కమిషనర్

**సూర్య వేములవాడ**
సౌత్ జోన్ అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వైశాలి దాయల్ శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉద్యోగులు ఆమెకు స్వాగతం పలికారు. ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకున్నారు. గర్భాలయంలో స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనము అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఏఈఓ ప్రతాప నవీన్ లడ్డు ప్రసాదం అందించారు. వీరి వెంట పర్యవేక్షకుల అల్లి శంకర్, గోలి శ్రీనివాస్ ,అరుణ్ తదితరులు ఉన్నారు.



# కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య, జూలపల్లి**

కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో కూరగాయల సాగు చేస్తున్న రైతు మెండె మల్లేశం కూరగాయల సాగు క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కూరగాయల సాగులో వస్తున్న లాభం, పెట్టుబడి, పండిస్తున్న పంట ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు.పది ఎకరాలలో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నానని, టమాట, దొండ క్యాబేజీ, బీరకాయ, సొరకాయ, క్యాలీఫ్లవర్ మొదలగు కూరగాయలను పండించడం వల్ల మంచి లాభాలు వస్తున్నాయని రైతు మెండె మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు అధికంగా జరుగుతుందని, రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, ఇది చాలా ప్రశంసనీయమని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కూరగాయలు సాగు చేసే రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందే అవకాశం ఉందని, రైతులు



పండించిన పంటను సకాలంలో మార్కెట్లో విక్రయించ గలిగితే రైతులతో పాటు, వినియోగదారుడికి లాభం చేకూరుతుందని అన్నారు .కూరగాయలు సాగు చేసే రైతులు అందరూ కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘం ( ఎఫ్.పి.ఓ. ) ఏర్పాటు చేసుకోవాలని,ఎఫ్.పి.ఓ ద్వారా గోడౌన్, కోల్డ్ స్టోరేజ్ లను నాబార్డ్ వారి సహకారంతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని దీనివల్ల కూరగాయలకు మంచి ధర లభిస్తుందని రైతులు ఐక్యంగా, సంఘటితంగా పనిచేయటం వలన మెరుగైన ప్రయోజనాలు పొందుతారని అన్నారు. మహిళలకు పొదుపు సంఘాల వలే రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్.పీ. ఓ)గా ఏర్పడి బలోపేతం అయితే సాంకేతిక పరిజ్ఞానం, ఇన్పుట్ సబ్సిడీ, పంటలకు మరింత విలువ జోడింపు, మార్కెట్ సౌకర్యం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. ప్రతి రైతు ఖచ్చితంగా ఒక సంఘంలో ఉండేలా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డికి సూచించారు.రైతులు ఎఫ్పీఓలో ఉంటే ప్రభుత్వం తరుపున రాయితీపై యంత్ర పరికరాలు సరఫరా చేస్తామని, రైతులు ఉపయోగించుకుని గ్రామంలో ఇతర అవసరాలకు కూడ అద్దెకు ఇచ్చి ఆర్థిక ప్రయోజనం పొంద వచ్చని తెలిపారు. మల్లేశం కుమారుడు సాయిరాం ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చేసి తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తున్నారని తెలుసుకున్న కలెక్టర్ అతనిని అభినందించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని, తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు అందే విధంగా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు కూరగాయల సాగులో అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు, సలహాలు అందించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంటారని, వారి సేవలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు అందే డ్రిప్ సబ్సిడీ, విత్తనాల సబ్సిడీ త్వరగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్మయి, శ్రీవాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నీరుకుళ్ల జాతరలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్యజీ సుల్తానాబాద్:**

తెలంగాణ వన దేవతలు జాతర సమక్క సారలమ్మ నీరుకుల్ల జాతరలో శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిలువెత్తు బంగారం సమర్పించుకొని వనదేవత లకు మొక్కులు తీర్చుకునీ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని తొగర్రాయి గ్రామ సమ్మక్క సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క సారలమ్మ లు గద్దె లలో ప్రతిష్టించడం తో అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో జాతర జనసంద్రంగా నిండిపోయింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం సమ్మక్క సారలమ్మ ల దీవెనలు పొందేందుకు భక్తులు బంగారం సమర్పించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు అంతట అన్నయ్య గౌడ్, దన్నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, వేగోలం అబ్బయ్య గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## సమ్మక్క - సారలమ్మ లకు మొక్కులు సమర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక:**



వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క - సారలమ్మ లకు శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తమ కుటుంబ సభ్యుల సమేతంగా కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అంతేకాకుండా మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు.

## నేటి నుండే ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ.

**- నేటి నుండి జనవరి 6 వరకు తీసుకొనున్న దరఖాస్తులు.**

**సూర్య, ఇల్లందకుంట**



పట్టణాలను మొదలుకొని మారుమూల పల్లెల వరకు సంక్షేమ పథకాలు అందాలి అనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఒకే దరఖాస్తు తో అభయహస్తం గ్యారంటీలను అమలు చేయనున్నదని, గత పదేళ్ల ప్రభుత్వం ప్రజలకు ఎంత దూరంగా ఉంది అనేది ప్రజావాణి చూస్తే అర్థమవుతుందని ప్రజావాణిలో వచ్చిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని దీనికై ప్రజలు హైదరాబాద్ వరకు వచ్చి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే ప్రజల దగ్గరకు పోవాలి అని ఈ నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఇందులో భాగంగా ఇల్లందకుంట మండలంలో 28న బూజునూరు, భోగంపాడు ఇల్లందకుంట లలో, 29న చిన్న కోమటిపల్లి, గడ్డివానిపల్లి, కనగర్తి, లక్ష్మాజి పల్లె లలో, 30న మల్లన్న పల్లి మల్యాల మర్రివానిపల్లి పాతర్లపల్లిలలో, జనవరి 2న రాచపల్లి, సీతంపేట, సిరిసేడు శ్రీరాములపల్లి లలో, 3న టేకుర్తి, వంతడుపుల, వాగొడ్డు రామన్న పల్లెల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అందించి నిజాయితీ చాటుకున్న గన్ను రమేష్

**సూర్య, ఇల్లందకుంట**



పోగొట్టుకున్న ఖరీదైన సెల్ ఫోన్ ని నిజాయితీగా బాధితునికి అందించిన సంఘటన ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను రమేష్ వృత్తి రీత్యా కిరాణం జనరల్ స్టోర్ నిర్వహణ కోసం తన ద్విచక్ర వాహనంపై జమ్మికుంట నుండి సరుకులను కొనుగోలు చేసి మంగళవారం సాయంత్రం సిరిసేడు కి వస్తుండగా ఇల్లందకుంట - సిరిసేడు గ్రామాల మధ్య సుమారు 20వేల రూపాయల విలువ చేసే ఖరీదైన సెల్ ఫోన్ రోడ్డుపై పడిపోయి, సెల్ కి ఫోన్ వచ్చి వెలుతురు వస్తున్న క్రమంలో లైటింగ్ చూసి ద్విచక్ర వాహనం అపి తీసుకొని రోజులాగే ఇంటికి వచ్చాడు. ఇంతలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఇల్లందకుంట గ్రామానికి చెందిన పేరుమాండ్ల అరవింద్ తన ఫోన్ కి వేరే ఫోన్ నుండి కాల్ చేయగా నిజాయితీగా స్పందించి గన్ను రమేష్ తన వివరాలని వెల్లడించగా సంఘటన జరిగిన 30 నిమిషాల లో సిరిసేడు కి వచ్చి, సెల్ ఫోన్ లో ఉన్న తన వ్యక్తిగత వివరాలు తెలిపి, నిజాయితీగా తన సెల్ ఫోన్ ని అందించిన గన్ను రమేష్ కి ధన్యవాదాలు తెలిపి తన సెల్ ఫోన్ తీసుకెళ్లాడు. సిరిసేడు గ్రామస్తులు గన్ను రమేష్ నిజాయితీని మెచ్చుకొని అభినందించారు.

## ప్రముఖ పారిశ్రామిక వేత్త

**- సమ్మక్క సారక్కకు ఎత్తులు... బంగారం**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో సమ్మక్క సారలక్కజాతరలలో శుక్రవారం నాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త తణుకు ప్రభాకర్, జాతరలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించి తన బరువుకు తగ్గట్టు బంగారం (బెల్లం) ఎత్తుగట్టి మొక్కులు చెల్లించుకొని భక్తులకు పంచిపెట్టారు.

## కుమారి లాస్య నందిత కు నివాళులు

**సూర్య, మేడిపల్లి/భీమారం**



మండల కేంద్రము లో రోడ్ ప్రమాదంలో మరణించిన కుమారి లాస్య నందిత మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆమె చిత్ర పటానికి శుక్రవారం రోజు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఆమె మృతి పట్ల ప్రభుత్వం స్పందించి ప్రమాదాన్ని దర్యాప్తు చేయాలని మేడిపల్లి,భీమారం రెండు మండలాల బహుజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమం లో ఎంపీటీసీ పల్లి అర్జున్,జిల్లా శ్వచంద సంస్థ అధినేత,వెంకట్రావ్ పేట్ గ్రామం మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్,రాజేష్,కుమార్,వెంకట్,పరమేశ్వర్ రావు,చెక్కపెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలని దర్శించుకున్న శాలిని రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని మల్యాల - వాగొడ్డు రామన్నపల్లి లో కొలువైన సమ్మక్క సారలమ్మ జాతర లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు పడి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో, పిల్లాపాపలతో తులతూగుతూ వనదేవతల ఆశీస్సులతో ప్రజలు క్షేమంగా ఎలాంటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీపీ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో గురువారం ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎంపీపీ పావని వెంకటేష్ పరామర్శించారు. అనంతరం వనపర్తి ఈశ్వరయ్య దశ దిన కర్మ కోసం రూ.5000 లను ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా మచ్చర్ల సీతమ్మ మల్లయ్యలకు 50 కిలోల బియ్యాని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూసవేన మల్లయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, బూర్గుల ఐలయ్య, మచ్చర్ల చంద్రయ్య, కిరణ్, రెనుకుంట్ల పూర్ణ శ్యామ్ సుందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రణవ్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ సమ్మక్క సారలమ్మ దేవతలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ పీ.సి.సి. మెంబర్ పత్తి కృష్ణారెడ్డి సుంకరి రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వనదేవతల పండగ అయిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాతర కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల అనుగ్రహం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగానే ముందుకు వెళుతుందని, ప్రజల సమస్యలు తీర్చేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. మన దేవతల అనుగ్రహం వల్ల ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఎంపీ అరవింద్ విమర్శించడం సరికాదు

**-టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సా రెడ్డి**

**సూర్య -కోరుట్ల**



రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ మచ్చలేని మనిషిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ విమర్శించడం సరికాదనీ , కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు రాజకీయంగా ఎక్కడ నుంచి వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి సూచించారు . కోరుట్లలో శుక్రవారం విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ సంచలనాల కోసమే రెచ్చగొట్టే కామెంట్స్ చేస్తున్నారనీ, రాజకీయ జీవితంలో హుందాగా వ్యవహరించి తన చిల్లర మాటలను మానుకోవాలని హితవు పలికారు . ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ జీవితం అంతా వయస్సు కూడా అరవింద్ కు లేదనీ , కాంగ్రెస్ పార్టీ లేకుంటే ఎంపీ అరవింద్ కు రాజకీయ పుట్టుకే లేదన్నారు . గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ పేపర్ తో ప్రజలను మోసం చేసిన అరవింద్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ చేత ప్రకటించిన పసుపు బోర్డు మంజూరు ఇంకా పేపర్లకే పరిమితం చేసి ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించడంలో తీవ్ర జాప్యం చేస్తూ రైతులను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారనీ శేర్ నర్సారెడ్డి ఆరోపించారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ధర్మపురి అరవింద్ కల్లబొల్లి మాటలను నమ్మకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తిప్పికొట్టారనీ , గత ఐదేళ్లలో ఎంపిగా ఆయన చేసిన అభివృద్ధి శూన్యమనీ , వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ కు ఓటమి తప్పదనీ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి తెలిపారు .

## ఈ నెల 26 న కోరుట్ల నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**సూర్య -కోరుట్ల**

ఈనెల26 సోమవారం ఉదయం 10 గం.లకు కోరుట్లలోని కావేరి గార్డెన్స్ లో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,ఎమ్మెల్యే డా.సంజయ్ కల్వకుంట్ల అధ్యక్షతన %దీ=ూ% పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. కావున పార్టీ శ్రేణులు అందరూ హాజరై ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రేపు జగిత్యాలకు మాజీ మంత్రి హరీష్ రావు రాక

**సూర్య జగిత్యాల**



జగిత్యాలకు మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం రానున్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధ్యక్షతన జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొంటారు. వారితో పాటు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ., నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత , జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పలువురు ప్రజాప్రతినిదులు హాజరు కానున్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్స్ కి ఉచిత శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-1,2 తో పాటు ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో భర్తీ చేయబడే ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయబడిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుందన్నారు. ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయనీ, మొత్తంగా 33% సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయి. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందనీ తెలిపారు. ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశానికై ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుందనీ వివరించారు. అట్టి పరీక్షకై ఫిబ్రవరి 23 నుండి స్టడీ సర్కిల్ వెబ్సైట్ %ష్ట్రజూ:7//ంర్బసఎఎఙఅతీఎశ్రీవ.ఙశీ.ఱఅ%/ నందు దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేదీ మార్చి 6, 2024. పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని అన్నారు. పోటీ పరీక్ష మార్చి 10 నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతుందనీ తెలిపారు. స్టడీసర్కిల్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని రిజర్వేషన్లను వర్తింపజేస్తు శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుందనీ. శిక్షణ మార్చి 18 నుంచి మొదలై ఆగస్టు 17 న ముగుస్తుందని తెలిపారు. ఎంపిక అయిన వారికి సమాచారం వారి మొబైల్ కి ఫోన్ ద్వారా మెసేజ్ ద్వారా వాట్సాప్ ద్వారా తెలియజేయబడుతుందనీ, మెయిల్ కూడా పంపించబడుతుందనీ తెలిపారు. అంతే కాకుండా ఎంపికైన వారి వివరాలు స్టడీ సర్కిల్ లోనూ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జగిత్యాల కార్యాలయంలోనూ నోటీసు బోర్డుపై ఉంచబడతాయనీ తెలిపారు. యస్.సి., యస్.టి., బి.సి మైనారిటీలతో సహా కులాలకు చెందిన, నలభై నాలుగేళ్ళలోపు వయసు కలిగిన, డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశపరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. అర్హులైన, ఆసక్తి కలిగిన జిల్లా లోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగుల అభ్యర్థులందరు కులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://.tsscstudycircle.co.in నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు.

## టీబీ రహిత గ్రామ పంచాయతీలకు అవార్డులు....

**సూర్య పెద్దపల్లి**

టీబీ రహిత గ్రామ పంచాయతీల అవార్డుల పంపిణీ కోసం సదరు గ్రామాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ పి.హెచ్.సి. కమాన్ పూర్ పరిదిలోని సిద్దిపల్లి గ్రామాన్ని సందర్శించి టి.బి. రహిత గ్రామపంచాయతీ సర్టిఫికేషన్ కు కావలసిన మార్గ దర్శకాల ప్రకారం ఎంపిక కోసం తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధిని నిర్మూలించుటకు ప్రభుత్వం వివిధ నిర్మూలన కార్యక్రమాలను చెపడుతూ, ప్రోత్సాహకాలను అందిస్తున్నదని, ఇందులో బాగంగా టి.బి. నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి, అమలు చేసిన గ్రామాలలో టి.బి. కేసులు నమోదు కాని గ్రామాలను టి.బి. రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలో క్షయ వ్యాది నిర్మూలన కార్యక్రమములు జరిగినవా, లేదా ఆ గ్రామాలలో క్షయ వ్యాది కేసులు నమోదు కాని విషయంపై తనిఖీలు నిర్వహించి, ఎంపిక అయినచో ఆ గ్రామ పంచాయతికి ప్రపంచ క్షయ వ్యాది నిర్మూలన దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టి.బి. రహిత గ్రామ పంచాయతీ గా సర్టిఫికేట్ (ప్రశాంస పత్రం) మహాత్మాగాందీ విగ్రహాన్ని (బంగారం, వెండి, కాంస్యం) బహుకరించి ప్రోత్సాహిస్తారని డిఎంహెచ్ఓ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో (11) గ్రామ పంచాయతీలను టీబీ రహిత గ్రామాలుగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డా.కె.వి.సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులకు విశేష స్పందన

**సూర్య , ఇల్లందకుంట**

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల వాగ్దానాల అమలులో భాగంగా మంగళవారం సిరిసేడు, రాచపల్లి, సీతంపేట, శ్రీరాములపల్లిలలో ప్రజాపాలన దరఖాస్తులకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తహసిల్దార్ వాణి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల అమలు కొరకై లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని , ఈ కార్యక్రమం గత నెల 28 నుండి ప్రారంభమైందని జనవరి 6వ తేదీతో ముగుస్తుందని కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాణి,, ఏవో రజిత, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు ,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



## సమ్మక్క - సారలమ్మ దీవెనలతో ప్రజలంతా ఆయురోగ్యాలతో ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**సూర్య, జమ్మికుంట రూరల్**



సమ్మక్క - సారలమ్మ దేవతల దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల, తనుగుల గ్రామాలలోని సమ్మక్క సారలమ్మ దేవతలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ దర్శించుకుని అమ్మ వార్లకు మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల అనుగ్రహం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగానే ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మన దేవతల అనుగ్రహం వల్ల ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసబోజుల వెంకన్న, సుంకరి రమేష్, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సదానంద%శీ%తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం.?

**- అటువైపుగా వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వెల్లడి**

**- సూర్య లింగంపేట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం.?**

**- అటువైపుగా వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వెల్లడి**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం లోని లింగంపేట శివారులోని కొత్త కుంట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం చేస్తుందని అటవీ శాఖ వారు ఆనవాళ్లు గుర్తించారు. వివరాల్లోకి వెళితే లింగంపేట గ్రామానికి చెందిన ఈగ రాజేశం అనే రైతు మేక మంద నుండి సాయంత్రం తప్పిపోయిందని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు,అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా కొత్త కుంట అడవి ప్రాంతానికి వెళ్లి చూడగా మేక కళేబరన్నీ చూశారు . రైతు రాజేశం మాట్లాడుతూ 20 వేల విలువగల మేక చనిపోయిందని నష్టపరిహారం చెల్లించాలని అటవీశాఖ అధికారులను కోరాడు. కొత్త కుంట అటవీ ప్రాంతంలో పశువులను ఉంచరాదని లింగంపేట రైతుల అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారి శేఖర్ వెల్లడించారు. రైతు రాజేశం కు తప్పకుండా నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు.చందుర్తి చందుర్తి మండలం లోని లింగంపేట శివారులోని కొత్త కుంట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం చేస్తుందని అటవీ శాఖ వారు ఆనవాళ్లు గుర్తించారు. వివరాల్లోకి వెళితే లింగంపేట గ్రామానికి చెందిన ఈగ రాజేశం అనే రైతు మేక మంద నుండి సాయంత్రం తప్పిపోయిందని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు,అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా కొత్త కుంట అడవి ప్రాంతానికి వెళ్లి చూడగా మేక కళేబరన్నీ చూశారు . రైతు రాజేశం మాట్లాడుతూ 20 వేల విలువగల మేక చనిపోయిందని నష్టపరిహారం చెల్లించాలని అటవీశాఖ అధికారులను కోరాడు. కొత్త కుంట అటవీ ప్రాంతంలో పశువులను ఉంచరాదని లింగంపేట రైతుల అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారి శేఖర్ వెల్లడించారు. రైతు రాజేశం కు తప్పకుండా నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు.

